

నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

16 మే 2025 పేజీలు : 08

శుక్రవారం


## మేయర్‌ని కలిసిన ఆర్వోలు



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :**

నగరపాలక సంస్థ నూతనంగా నియమితులైన ఆర్వోలు సమద్, శ్రీనివాసులు గురువారం మేయర్ స్రవంతి జయవర్ధన్‌ను తన చాంబర్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఆమెకి పుష్పగుచ్ఛం సమర్పించారు. ఈ సందర్భంగా మేయర్ వారికి శుభాకాంక్షలు తెలిపారు.

### అబ్దుల్ అజీజ్‌ను కలిసిన
## మాలేపాటి, శివప్రసాద్, నాగేశ్వరరావు



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ఏపీ వక్ఫ్‌బోర్డ్ చైర్మన్, నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్‌ను హరనాథపురంలోని ఆయన నివాసంలో ఏపీ ఇన్‌ల్యాండ్ వాటర్ వేస్ అథారిటీ బోర్డ్, ఏపీ ఆగ్రో ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ కార్పొరేషన్, డీసీఎంఎస్ చైర్మన్‌లుగా నియమితులైన డాక్టర్ శివప్రసాద్, మాలేపాటి సుబ్బానాయుడు, గంగోడు నాగేశ్వరరావులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు అబ్దుల్ అజీజ్‌ను సత్కరించారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి గూటూరు మురళి కన్నబాబు ఉన్నారు.

### ● పాపం.. పసివాళ్లు



# ఆహ్లాదం.. హాంఫట్!

- వేసవి సెలవుల్లో బ్రిడ్జి కోర్సు క్లాసులు
- కార్పొరేట్, ప్రయివేట్ నిర్వాకం
- చోద్యం చూస్తున్న అధికారులు




**నెల్లూరు బ్యూరో, మేజర్‌న్యూస్ :**

వేసవి అంటే మండే ఎండలు.. ఉకపోతే.. నీటి ఎద్దటి.. ఇలా ఎన్నో ఉన్నప్పటికీ, సేద తీరేందుకు వేసవిలో ప్రత్యేకత కూడా ఇమిడి ఉంది. పరీక్షలు ముగిశాయంటే పిల్లలకు ఆహ్లాదనిచ్చేది వేసవి సెలవులే. అలాంటి వేసవి సెలవులు ఆహ్లాదం చిన్నారులకు అందని ద్రాక్షాలా మారింది. ప్రతి ఏడాది పరీక్షలైన తర్వాతనే సెలవులు ఇవ్వడం.. జూన్ 13న స్కూల్స్ పునః ప్రారంభం కావడం ఆనాయితీ. అయితే ఈ సంవత్సరం టెన్త్ పరీక్షలు పూర్తి కావడమే తరువాయి ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవతరాల క్లాసులు ప్రారంభం కావడంతో చిన్నారులకు ఆహ్లాదం, ఆనందం కరువైంది. చిట్టీ మెదళ్లకు విశ్రాంతి లేకుండా పోయింది. వేసవి సెలవులంటే అబ్బో.. చిన్నారులకు చెప్పలేని ఆనందం. మండే వేసవి అయినా, పల్లె సీమల్లో చెట్లు, వాగు, వంకలు, బావులు.. అన్ని ప్రాంతాలు చిన్నారుల ఆహ్లాదానికి అందమైనవే.. వీటన్నింటికి మించి తాత అమ్మమ్మల ప్రేమ అనంతమైనది. పట్టణాలలోని చిన్నారులైతే కుటుంబ సామెతంగా ఆహ్లాదనిచ్చే చల్లని ఊటీ లాంటి ప్రదేశాలకు వెళ్లడం జరుగుతుంది. మరికొంత మంది పరీక్షలు ఫలితాలు వెలువడిన తర్వాత తమ తమ ఆరాధ్య దైవానికి మొక్కుబడులు తీర్చుకోవడానికి తిరుమల లాంటి పుణ్యక్షేత్రాలకు వెళ్లి ప్రశాంతతను పొందడం జరుగుతుంది. వేసవి సెలవుల్లో చిన్నారులు ఇంతటి ఆహ్లాదాన్ని,

-మిగతా 2లో

# నెల్లూరు రూరల్.. అభివృద్ధికి చిరునామా

### ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :**

నెల్లూరు రూరల్ నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి అభివృద్ధికి చిరునామాగా తీర్చిదిద్దుతున్నారని నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 339 అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలో రాష్ట్ర మంత్రి పొంగూరు నారాయణ, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, జిల్లా కలెక్టర్ ఆనంద్, నెల్లూరు నగరపాలక సంస్థ మేయర్ పొట్లూరు స్రవంతి, టీడీపీ నాయకులు గిరిధర్‌రెడ్డి తదితరులతో కలిసి ఆయన ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ముందుగా భారీగా చేపట్టిన ర్యాలీలో పాల్గొన్న ఎంపీ వేమిరెడ్డి. ఈ సందర్భంగా ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. అనంతరం కల్లూరుపల్లి హౌసింగ్ బోర్డులో ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. రూరల్ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనుల జాతరలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. నియోజకవర్గాన్ని అభివృద్ధికి చిరునామాగా మార్చిన ఏకైక ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి అని కొనియాడారు. రూ.41 కోట్లతో 339 అభివృద్ధి పనులు కేవలం 60 రోజుల్లోనే పూర్తి చేయడం గొప్ప

-మిగతా 2లో

### నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే
# నా లక్ష్యం
### మంత్రి నారాయణ



2లో..

నెల్లూరు నగరంలోని నిరుపేద విద్యార్థుల కోసం వి ఆర్ హైస్కూల్‌ను కార్పొరేట్ తరహా వసతులతో రాష్ట్రం లోనే ఒక బెస్ట్ స్కూల్‌గా తీర్చిదిద్దుతున్నట్లు రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ చెప్పారు. – నెల్లూరు, మేజర్‌న్యూస్ :

# శుద్ధి నీటి వినియోగానికి నూతన ప్రతిపాదనలు

## కమిషనర్ వైఓ నందన్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నగరపాలక సంస్థ పరిధిలోని అల్లీపురం, జనార్దన్ రెడ్డి కాలనీ మురుగునీటి శుద్ధి కేంద్రాల ద్వారా శుద్ధి చేయబడిన నీటి వినియోగానికి నూతన ప్రతిపాదనలను అందుకుంటున్నామని కమిషనర్ వైఓ నందన్ తెలియజేశారు. ఏపీ అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అసెట్ మేనేజ్మెంట్ ప్రతినిధులు కమిషనర్‌ను ఆయన చాంబర్లో గురువారం కలుసుకొని ప్రతిపాదనలపై చర్చించారు. కృష్ణపట్నం పోర్టు, జెన్కో విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలకు అవసరమైన నీటిని ట్రీట్మెంట్ ప్లాంట్ ల నుంచి సరఫరా చేసేందుకు సంస్థ ప్రతినిధులు ప్రతిపాదించారని కమిషనర్ తెలిపారు. అదేవిధంగా నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని విద్యుత్ అవసరాలకు తగినట్లుగా సమీప గ్రామాల్లోని విశాలమైన మైదానాలలో పెద్ద సంఖ్యలో సోలార్ ప్యానల్ లను ఏర్పాటు చేసి నగరానికి విద్యుత్ సరఫరా చేసే ప్రతిపాదనలు కూడా సంస్థ నుంచి అందుకున్నామని కమిషనర్ తెలిపారు. అదేవిధంగా ప్రతిపాదనలను పూర్తిస్థాయిలో పరిశీలించి, సంబంధిత విభాగాల అధికారులతో చర్చించి త్వరలో నిర్ణయం తీసుకోనున్నామని కమిషనర్ తెలియజేశారు. సమావేశంలో నగరపాలక సంస్థ డిప్యూటీ డైరెక్టర్ మాధురి, సంస్థ డొమైన్ హెడ్స్ రాజేష్ బాబు, సుధీష్, మేనేజర్ కృష్ణచైతన్య పాల్గొన్నారు.

# నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే నా లక్ష్యం



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నగరంలోని నిరుపేద విద్యార్థుల కోసం విఆర్ హైస్కూల్‌ను కార్పొరేట్ తరహా వసతులతో రాష్ట్రం లోనే ఒక బెస్ట్ స్కూల్‌గా తీర్చిదిద్దుతున్నట్లు రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ చెప్పారు. గురువారం ఉదయం నగరంలోని వీఆర్ హైస్కూల్ ఆధునీకరణ పనులను మంత్రి నారాయణ పరిశీలించారు. తొలగించిన భవనాల స్థానంలో ప్లే గ్రౌండ్ ఏర్పాటుపై అధికారులకు మంత్రి పలు సూచనలు చేశారు. కాపౌండ్ వాల్ పటిష్టంగా నిర్మించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. ఎన్నికల ముందు పేద పిల్లల కోసం నగరం నడిబొడ్డులో ఉన్న వీఆర్ హైస్కూల్‌ను పునరుదరిస్తామని చెప్పిన ప్రకారం సిద్ధం చేస్తున్నామన్నారు. ఎన్‌సీసీ ఆధ్వర్యంలో పనులు శరవేగంగా కొనసాగుతున్నాయన్నారు. ఎన్నికల సమయంలో నెల్లూరు నగరంలో 94 వేల ఇళ్లు ఉండగా, 84 వేల ఇళ్ళు తిరిగానని, పేద పిల్లల చదువుల దుస్థితి స్వయంగా చూసిన తరువాత వాళ్లందరికీ కార్పొరేట్ తరహాలో విద్యాలయం ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చానని, ఆ మేరకు హామీని నిలబెట్టుకుంటున్నట్లు చెప్పారు. దారిద్ర్యరేఖకు దిగువ ఉన్న పిల్లలకే ఇక్కడ అవకాశం కల్పిస్తామన్నారు. ఏడాదికి 1000 మంది చొప్పున ఐదేళ్లకు ఐదు వేల మంది పేదపిల్లలకు అడ్మిషన్ కల్పిస్తానన్నారు. స్కూల్‌కు దగ్గరగా ఉన్న 6 నుండి 10 తరగతులు చదివే పిల్లలకు సైకిల్స్ ఇస్తామని, మరి కొంత మందికి ఉచిత ట్రాన్స్‌ఫోర్టు కల్పిస్తామని, ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం, సాయంత్రం స్నాక్స్ ఉచిత పౌష్టికాహారం అందిస్తామన్నారు. కార్పొరేట్‌ను తలదన్నే రీతిలో సౌకర్యాలు కల్పిస్తామని మంత్రి చెప్పారు. పాడుబడ్డ భవనాలు తొలగించి ప్లేగ్రౌండ్ ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. నెలాఖరులోపు పనులన్నీ పూర్తవుతాయన్నారు. జూన్ 12 నాటికి ప్రారంభిస్తామన్నారు. రాష్ట్రంలోనే మోడల్ స్కూల్‌గా వీఆర్సీ రూపాంతరం చెందబోతోందన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కార్తీక్, మున్సిపల్ కమిషనర్ నందన్, మాజీ జడ్పీటిసి విజేత రెడ్డి, స్థానిక నాయకులు, కార్యకర్తలు, ఎన్‌సీసీ, కార్పొరేషన్ ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# నెల్లూరు రూరల్.. అభివృద్ధికి చిరునామా



(మొదటి పేజీ తరువాయి)

విషయమన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన 11 నెలల్లోనే నియోజకవర్గ అభివృద్ధికి రూ.231 కోట్లు సాధించడం చిన్న విషయం కాదన్నారు. శ్రీధర్‌రెడ్డి అనుకుంటే తప్పకుండా సాధించి తీరతాడని చెప్పారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ఉన్నతస్థానంలో నిలిపేందుకు సీఎం చంద్రబాబు నాయుడు ఎంతో శ్రమిస్తున్నారని, ప్రతి నియోజకవర్గానికి ఒక ఎంఎస్ఎంఈ పార్క్ ఏర్పాటు చేసి పరిశ్రమలు వచ్చే అవకాశం కల్పించారన్నారు. ఇటీవల రూరల్ లోని ఆమంచర్లలో 60 ఎకరాల్లో ఎంఎస్ఎంఈ పార్క్‌కు శంకుస్థాపన చేశారన్నారు. వీటి ద్వారా స్థానికంగా వేలాది మందికి ఉద్యోగాలు దొరుకుతాయని వివరించారు. ఈ సందర్భంగా వేదికపై ఉన్న జిల్లా కలెక్టర్‌కు ఎంపీ వేమిరెడ్డి ఈఎస్ఐ హాస్పిటల్ సిబ్బందికి వసతి ఏర్పాటుకు ఒక ఎకరా స్థలం అవసరమని తెలిపారు. హాస్పిటల్ నిర్మాణానికి స్థలం ఉందని, సిబ్బందికి వసతికి ఏర్పాటుకు స్థలాభావం ఉందన్నారు. తమరు పరిశీలించి ఎకరా స్థలం పరిశీలించి తెలియజేయాలని కోరారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ స్థలాన్ని పరిశీలించి తమ దృష్టికి తెస్తామని తెలిపారు.

### నారా లోకేష్, కోటంరెడ్డి లింక్ రోడ్డు ఓపెనింగ్

ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో.. కూటమి ప్రభుత్వంలో.. తెలుగుదేశం పార్టీ భవిష్యత్తులో కీలక పాత్ర పోషించే నారా లోకేష్ పేరుతో రాష్ట్రంలో ఫస్ట్ టైమ్ సిమెంట్ రోడ్డు ఓపెన్ అయ్యింది. నారా లోకేష్‌పై కొండంత ప్రేమాభిమానాలతో నెల్లూరు ఇస్కాన్ సిటీలో లింక్ రోడ్డుకు ప్రజలు నారా లోకేష్, కోటంరెడ్డి పేరు పెట్టుకున్నారు. ఆంధ్రలో ప్రజాసేవలో ఎమ్మెల్యేలందరికి మోటివేషన్‌గా, ఆదర్శంగా నిలుస్తున్న పబ్లిక్ లీడర్ నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి గ్రేట్ రికార్డ్ డెవలప్‌మెంట్ వర్క్‌లో భాగంగా ఈ నారా లోకేష్, కోటంరెడ్డి సిమెంట్ రోడ్డు నిర్మాణమైంది. ఎన్నో ఏళ్లుగా బురద రోడ్డు, మట్టి రోడ్డు ఉన్నచోట కోటంరెడ్డి బ్రదర్స్ విజన్‌తో.. జర్నలిస్ట్ దినకర్ రాజు సహకరంతో సిమెంట్ రోడ్డు రావడం పట్ల ఇస్కాన్ సిటిలోని నారా లోకేష్, కోటంరెడ్డి లింక్ రోడ్డు రెసిడెంట్స్ సంతోషం వ్యక్తం చేశారు. అక్కడ రెసిడెంట్స్ రోషన్ ఇండోర్ స్టేడియం, ఫిట్‌నెస్ క్లబ్ అధినేత పింటు రిబ్బన్ కట్ చేసి ఓపెన్ చేసిన నారా లోకేష్ కోటంరెడ్డి లింక్ రోడ్డు ప్రారంభోత్సవంలో శేషం శ్రీధర్‌నాయుడు, మల్లికార్జునరెడ్డి, మూర్తి, సునీల్ రెడ్డి, కాంట్రాక్టర్‌లు ఖాదర్‌బాషా, శ్రీకాంత్‌రెడ్డిలు పాల్గొన్నారు.



# ఆహ్లాదం హాంఫట్ !

(మొదటి పేజీ తరువాయి)

మానసిక ప్రశాంతతను పొందుతారు. మళ్ళీ వచ్చే విద్యా సంవత్సరానికి చిన్నారులు సంసిద్ధులవ్వడానికి వేసవి సెలవులు వారికి ఎంతో మానసిక సంసిద్ధులను చేస్తాయి. చదువుల వొట్టిది నుంచి ఉపశమనం కలిగిస్తాయి. ఇలాంటి వేసవి ఆహ్లాదం ఈ ఏడాది అడ్మిషన్స్‌కు పోటాపోటీగా బ్రిడ్జి కోర్సుల పేరిట క్లాసులు నిర్వహించారు. విద్యార్థి సంఘాలు, తల్లితండ్రులు చెప్పినా.. ప్రయివేట్, కార్పొరేట్ పట్టించుకోకపోవడంతో చిన్నారుల చిట్టి మెదళ్లకు విశ్రాంతి కరువైంది. వేసవి ఆహ్లాదం ఆమడంత దూరమైంది. అధికార గణం చోద్యం చూస్తూ కూర్చొంది. ఈ విద్యా సంవత్సరం విద్యార్థులకు వేసవి సెలవులు లేకపోవడం నిరాశ పరిచింది.

# 20న జరిగే సార్వత్రిక సమ్మెలో వీఆర్ఏలు పాల్గొని జయప్రదం చేయాలి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం (విఆర్ఏ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పత్రిక విలేకరుల సమావేశం సిఐటియు జిల్లా కార్యాలయం, జేమ్స్ గార్డెన్‌లో జరిగింది. ఈ సందర్భంగా వీఆర్ఏల సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు పెంచల నరసయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు లచ్చయ్య మాట్లాడుతూ.. గత ఎనిమిది సంవత్సరాల నుండి ఒక్క రూపాయి వేతనం కూడా వీఆర్ఏలకు పెరగలేదన్నారు. అనేక దఫాలుగా ప్రభుత్వాలకి మొరపెట్టుకున్నా, వారసులుగా పని చేస్తున్న వారిని వీఆర్ఏలుగా గుర్తించడం గాని, అర్హులైన వారికి ప్రమోషన్స్ కల్పించే విషయం, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, పేస్కేల అమలు చేయాలని డిమాండ్ చేస్తున్న పరిష్కారం కాలేదన్నారు. పక్కనున్న తెలంగాణ రాష్ట్రంలో వీఆర్ఏలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, పేస్కేలు అమలు చేస్తున్నారన్నారు. కానీ మన రాష్ట్రంలో అందుకు భిన్నంగా వ్యవహరిస్తూ.. గౌరవ వేతనం పేరుతో వీఆర్ఏల చేత వెట్టి చాకిరి చేయిస్తున్నారన్నారు. వీఆర్ఏల కుటుంబాలు చాలీచాలని వేతనాలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వీఆర్ఏల జీతాలు పెంచాలని డిమాండ్ చేశారు. ఈనెల 20వ తేదీన దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెలో అన్ని మండలాలలో వీఆర్ఏలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మండల కేంద్రాలలో జరిగే ర్యాలీలలో అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో ఓబులేసు, వెంకటసుబ్బయ్య, బలరాం, బుచ్చయ్య, శశి కుమార్, సుమన్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# మజ్జిగ పంపిణీ



నెల్లూరు జనసేన పార్టీ, ఏపీ టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్ కుమార్ సూచనలతో సీనియర్ నాయకులు నూనె మల్లిఖార్జున యాదవ్ ఆధ్వర్యంలో 33వ రోజు గురువారం ఆమని గార్డెన్స్ వద్ద ఉన్న డొక్కా సీతమ్మ చలివేంద్రంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

– నెల్లూరు, మేజర్‌న్యూస్ :

# 20న జరుగే దేశవ్యాప్త సమ్మె జయప్రదం చేయండి : సీపీఎం

**తోటపల్లి గూడూరు, మేజర్‌న్యూస్ :** కార్మిక చట్టాలను మార్చాలని కార్మికులకు అమలు అవుతున్న కొద్దిపాటి సంక్షేమ చర్యలను నిరాకరించాలన్న లక్ష్యంతో కొత్త లేబర్ కోడ్ లు అమలులోకి తెస్తున్న కేంద్ర ప్రభుత్వ చర్యలను ప్రతిఘటించాలని కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మే 20 దేశవ్యాప్తం గా చేసే సమ్మెను జయప్రదం చేయాలని కేంద్ర కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి. ఈ పిలుపులో భాగంగా తోటపల్లి గూడూరు మండలం నరకూరు సెంటర్లోని భవన నిర్మాణ కార్మికులతో సిఐటియు మండల కార్యదర్శి మారు బోయిన రాజా, భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శులు అన్నం పొట్టయ్య వెంకట శేషయ్య నరుకూరు సెంటర్ ఆటో యూనియన్ అధ్యక్షులు నాశిన పరుశురామయ్యల ఆధ్వర్యంలో కరపత్రాలు పంపిణీ చేశారు. సిఐటియు మండల కార్యదర్శి మారుబోయిన రాజ మాట్లాడుతూ.. భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ద్వారా అమలవుతున్న సంక్షేమ పథకాలు కేరళ రాష్ట్రంలో మినహా మిగిలిన అన్ని రాష్ట్రాలలో అర కొరగానే అమలవుతున్నాయని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సంక్షేమ బోర్డు ద్వారా అమలవుతున్న సంక్షేమ పథకాలను మొత్తంగా నిలిపివేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం తేబోతున్న లేబర్ కోడ్ లు అమలులోకి వస్తే దేశవ్యాప్తంగా ఉన్న భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు మొత్తంగా ఆగిపోతాయని సంవత్సరాలు తరబడి పోరాడి సాధించుకున్న సంక్షేమ బోర్డులు నిర్వీర్యం కాకూడదంటే కేంద్రం తెస్తున్న లేబర్ కోడ్లను అమలులోకి రాకుండా కార్మికులు పోరాడాలని పిలుపునిచ్చారు. భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శులు అన్నం పుట్టయ్య మారు బోయిన వెంకట శేషయ్యలు మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అమలు చేయడానికి వీలుగా ఏర్పాటు



చేసిన చెస్ట్ చట్టం నీరు గారిపోతుందని గతంలో 10 లక్షలు పైబడి నిర్మాణం ఉన్న యజమానులు ఒక శాతం చెజ్ కార్మిక సంక్షేమ పథకాలు అమలు చేయటానికి వీలుగా వెల్ఫేర్ బోర్డుకి చెల్లించేవారని కేంద్రం తెస్తున్న కొత్త లేబర్ కోడ్ వల్ల 10లక్షల రూపాయల నిర్మాణ వ్యయాన్ని 50 లక్షల రూపాయలకు పెంచాలని ప్రతిపాదించారని నిర్మాణ వ్యయం ఎంత ఉన్నది అనేది ఎటువంటి ప్రమాణికాలు పాటించకుండా యజమాని సొంతంగా ప్రకటించుకునే స్వేచ్ఛను కేంద్ర ప్రభుత్వం కల్పించబోతున్నదని కేంద్ర ప్రభుత్వం తెస్తున్న లేబర్ కోడ్ లు అమల్లోకి వస్తే రానున్న రోజుల్లో ఏ ఒక్క యజమాని నిజాయితీగా నిర్మాణ వ్యయాన్ని సరైన లెక్కలు చెప్పి దానికి తగిన చేస్ ని చెల్లించబోడు అని ఆచరణలో వెల్ఫేర్ బోర్డు నిధులు లేమి తో కునారిల్లుతాయని లేబర్ కోడ్‌లు అమలు అయితే భవన నిర్మాణ కార్మికులకు బిల్డింగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు ద్వారా అమలు చెయ్యాలని సూచించిన సంక్షేమ పథకాలు ఆపివేయబడతాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

# భారీగా పెరిగిన వేలం పాటల రాబడి



**విడవలూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని రామతీర్థంలో వెలసిన శ్రీ రామలింగేశ్వర సమేత శ్రీ కామాక్షితాయి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా వివిధ అంశాలకు గురువారం నిర్వహించిన వేలం పాటలలో ఆలయానికి భారీ రాబడి వచ్చినట్లు కార్యనిర్వహణాధికారి రామకృష్ణ తెలిపారు. ఇందులో భాగంగా టెంకాయలు, పూజా సామాగ్రి విక్రయానికి

## రంగులరాట్నం పాటలు వాయిదా

గత సంవత్సరం 1,60,000 రాగా ఈ సంవత్సరం 1,67,000 వచ్చినట్లు తెలిపారు. అలాగే టెంకాయ చిప్పల సేకరణకు గత సంవత్సరం 27 వేల రూపాయలు రాగా ఈ సంవత్సరం 1,20,000 వచ్చినట్లు తెలిపారు. దీంతోపాటు తాత్కాలిక అంగళ్ళ ఏర్పాటుకు గత సంవత్సరం 63000 రాగా ఈ సంవత్సరం 2. 71 వేలకు దక్కించుకున్నట్లు తెలిపారు. అలాగే సంవత్సరం పూజా సామాగ్రి టెంకాయల విక్రయ దుకాణానికి గత సంవత్సరం 1,62,500 రాగా ఈ సంవత్సరం లక్ష 94 వేల రూపాయలకు పాట దక్కించుకున్నారని తెలిపారు. అయితే రంగులరాట్నం ఏర్పాటుకు నిర్వహించిన వేలంపాట విషయంలో పాటదారుల మధ్య సమన్వయం లోపం కారణంగా పాట జరగలేదని దీనిని వాయిదా వేశామని తెలిపారు. ఈ వేలం పాటల ద్వారా గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం ఆలయానికి మూడు లక్షల 39,500 రాబడి పెరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## మండల బీజేపీ అధ్యక్షుడుగా పూల ప్రశాంత్



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** పొదలకూరు మండలం బీజేపీ నూతన అధ్యక్షులుగా పూల ప్రశాంత్‌ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నెల్లూరు జిల్లా బీజేపీ కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు వంశీధర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశం లో ప్రశాంత్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ప్రశాంత్ పేరును సంగన పెంచలరెడ్డి ప్రతిపాదించిగా సుబ్రహ్మణ్యంరెడ్డి బలపరిచారు. బిజెపి మండల పార్టీ అధ్యక్షుడుగా ఎన్నికైన పూల ప్రశాంత్ మాట్లాడుతూ.. నా మీద నమ్మకంతో నన్ను ప్రోత్సహించి, పొదలకూరు మండల బిజెపి అధ్యక్షులు బాధ్యత అప్పగించిన జిల్లా బిజెపి పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. పొదలకూరు మండలంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు బాలిరెడ్డి మారుతి రెడ్డి, రవీంద్ర రెడ్డి, బీజేపీ నాయకులు సిహెచ్ సుబ్రహ్మణ్యం, సిరిగిరి ఓబులేసు, దాసరి సురేంద్రబాబు, రాచపుటి ధనుంజయ్ రావు, ఏ.జనార్దన్ రెడ్డి, సిహెచ్ రంగారావు, మాముడూరు రవీంద్ర, రాజపూటి రాజేష్, బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గిరిజన కాలనీలో ఉచిత షుగర్ పరీక్షలు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలోని 100పడకల హాస్పిటల్ వద్ద గిరిజనకాలనీలో గురువారం స్థానిక అపోలోక్లినికల్‌ల్యాబ్ నిర్వాహకులు షేక్ సంధాని దాదాపు 100మందికి షుగర్‌వ్యాధి నిర్ధారణ రక్తపరిక్షలను ఉచితంగా చేశారు. ఆత్మకూరులో బీడీ కార్మికులు, జర్నలిస్టులు, అసంఘటితరంగ కార్మికులకు తమ ల్యాబ్‌లో రాయితీతో రక్తపరిక్షలు నిర్వహిస్తున్న సంధాని పేదలైన కాలనీవాసులకు ఉచితంగా రక్తపరిక్షలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదవర్గాలకు తనవంతుగా సేవలందించాలన్న లక్ష్యంగా తమ ల్యాబ్‌లో రాయితీతో రక్తపరిక్షలు నిర్వహిస్తున్నానని, తరచూ బీడీకార్మికులున్న ప్రాంతంలో, పేదలున్న ప్రాంతంలో తాను అక్కడికే వెళ్ళి వారికి ఉచితంగా రక్తపరిక్షలు నిర్వహిస్తున్నానని పేర్కొన్నారు. రాయితీతోనే రక్తగ్రూపు నిర్ధారణ పరిక్షలు కూడా చేస్తున్నానని సంధాని పేర్కొన్నారు. బీడీ కార్మికులు, ఇతర కార్మికులు తమ ల్యాబ్‌లో రాయితీతో రక్తపరిక్షల అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సంధాని కోరారు. తాను తమ అపోలో క్లినికల్‌ల్యాబ్‌లో నిరంతరం అందుబాటులో ఉంటానని ఆయన పేర్కొన్నారు. పేదలకు తమవంతుగా బిపి,షుగర్ పరిక్షలను ఉచితంగా నిర్వహించడం ఎంతో సంతృప్తికరంగా ఉందని సంధాని పేర్కొన్నారు. సేవాభావంతోనే తాను పేదలకు తమవంతు సేవలందిస్తున్నాని ఆయన తెలిపారు.

## దేశవ్యాప్త సమ్మెకు సంఘీభావం తెలుపుతూ సమ్మె నోటీసు



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** ఈనెల 20 తేదీన జరగనున్న దేశవ్యాప్త సమ్మెకు సంఘీభావం తెలుపుతూ తాము కూడా నోటీసు ఇచ్చినట్లు ఆంధ్ర ప్రదేశ్ మత్స్య విశ్వవిద్యాలయం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ తెలియజేసింది. కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ బాలసుబ్రమణ్యన్‌కు నోటీసు ఇచ్చినట్లు కార్మికులు పేర్కొన్నారు. ప్రధానమైన నాలుగు డిమాండ్లు లేబర్ కోడ్స్ రద్దు చేయాలి, ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేస్తూ ఇప్పటివరకు ఎంటిఎస్ అమలు చేయాలని, కాంట్రాక్ట్ కార్మికులను ఆప్కాస్‌లోకి తీసుకోవాలని, రెగ్యులేషన్‌లోగా ఆప్కాస్ కొనసాగించాలని డిమాండ్ చేస్తూ నోటీసు ఇచ్చినట్లు పేర్కొన్నారు.

## కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

● ఏపీ జెన్కో జాయింట్ యాక్షన్ కమిటీ డిమాండ్




**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** ఏపీ జెన్కో థర్మల్ కేంద్రం కాంట్రాక్టు కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రాజెక్టు జాయింట్ యాక్షన్ కమిటీ డిమాండ్ చేసింది. గురువారం జేఏసీ ఆధ్వర్యంలో ప్రాజెక్టు వద్ద నిరసన కార్యక్రమం కొనసాగింది. వినూత్న రీతిలో మోకాళ్లపై కార్మికులను నిల్చొని తమ డిమాండ్లు సాధనకై పోరాటం చేశారు. కార్మికులను మ్యాన్ పవర్‌గా గుర్తించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. కార్మికుల విషయంలో మొండిగా వ్యవహరిస్తున్న ప్రాజెక్ట్ డైరెక్టర్ విధానం మార్చుకోవాలని కార్మికులు సూచించారు. ప్రభుత్వం న్యాయం చేయాలని కోరారు.

## అంగన్వాడి స్కూల్‌లో రెడీనెస్ మేళా కార్యక్రమం



**ఇందుకూరుపేట, మేజర్‌న్యూస్ :** ఇందుకూరుపేట ప్రాజెక్టు గంగపట్నం సెక్టార్ నందలి మైపాడు టి పాలెం అంగన్వాడి స్కూల్ నందు స్కూల్ రెడీనెస్ మేళ కార్యక్రమంలో చిన్నారుల రిజిస్ట్రేషన్, నైపుణ్యాలను అభివృద్ధి చేయటానికి పాఠశాల సంసిద్ధత ఉత్సవం ఆహ్లాదకర వాతావరణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీడీపీఓ రాజ్యలక్ష్మి, నెల్లూరు జిల్లా ప్రథం డిస్టిక్ కోఆర్డినేటర్ తమలపాకుల అశోక్ కుమారి, సూపర్వైజర్ మంజుల, లలితాంబ, శిరీష, చిన్నారుల తల్లిదండ్రులు, అంగన్వాడికర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సీడీపీఓ మాట్లాడుతూ.. చిన్నారులను అంగన్వాడీ కేంద్రానికి ఆహ్వానించడం ద్వారా పిల్లలు ఉత్సాహంగా కేంద్రానికి వస్తారని, చిన్నారులకు తమ అంగన్వాడీ కార్యకర్తలు ఆట పాటలతో కూడిన విద్యను అందించటంతోపాటు పిల్లలలో అన్ని రకాల అభివృద్ధులకు సంబంధించిన కార్యక్రమాలు నేర్పించి పిల్లలను మంచి విద్యార్థులుగా తయారు చేస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా అంగన్వాడి కేంద్రం నుంచి ఎలిమెంటరీ స్కూల్‌కి వెళ్లే చిన్నారులకు గ్రాడ్యుయేషన్ డే సెలబ్రేషన్స్ చేసి సర్టిఫికెట్స్ ఇవ్వడం జరిగింది.

# నెల్లూరు రూరల్‌లో 339 పనులను ఒకేరోజు ప్రారంభించడం చరిత్ర



- పట్టుదల గల ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి
- రూరల్ వేరు.. సిటీ వేరు కాదు.. రెండూ ఒకటే
- నెల్లూరులోని 54 డివిజన్లను సమగ్రంగా అభివృద్ధి చేస్తాం
- మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ
- రూరల్ అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తా : ఎంపీ
- టార్గెట్ 2029 లక్ష్యంగా శ్రమిస్తున్న శ్రీధరెడ్డి : ఎమ్మెల్సీ బీద
- 339 అభివృద్ధి పనులు భారత్ సింధూర్ యుద్ధవీరులకు అంకితం : ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా నెల్లూరురూరల్ నియోజకవర్గంలో కేవలం 60రోజుల్లోనే 339 అభివృద్ధి పనులను ప్రారంభించడం ఒక చరిత్ర అని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ అన్నారు. గురువారం ఉదయం కల్లూరుపల్లి హౌసింగ్‌బోర్డు కాలనీలో ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 339 అభివృద్ధి పనుల ప్రారంభోత్స కార్యక్రమంలో మంత్రి నారాయణ, పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, మేయర్ పొట్లూరి స్రవంతి, జిల్లా కలెక్టర్ ఆనంద్, కమిషనర్ వై ఓబులేసు నందన్, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. కల్లూరుపల్లి హౌసింగ్‌బోర్డు కాలనీలో 5కోట్లతో చేపట్టిన సిమెంటురోడ్లు, డ్రైన్లను ప్రజాప్రతినిధులు ప్రారంభించారు. ఆయా డివిజన్లలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ ఉద్యోగులు అభివృద్ధి పనులను ప్రారంభించారు. తొలుత ప్రజాప్రతినిధులను ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి సాదరంగా ఆహ్వానించి ఘనస్వాగతం పలికారు. సుమారు రెండు కిలోమీటర్ల మేర భారీ ర్యాలీగా రోడుషో నిర్వహిస్తూ కల్లూరుపల్లికి ప్రజాప్రతినిధులు చేరుకున్నారు. దారిపొడవునూ ప్రజలు ప్రజాప్రతినిధులను జననీరాజనాలు పలికారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ.. రూరల్ నియోజకవర్గంలో 41 కోట్ల 32 లక్షలతో చేపట్టిన 399 అభివృద్ధి పనులను 60 రోజుల్లో పూర్తి చేయటం ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి నిబద్ధతకు నిదర్శనమని కొనియాడారు. పట్టుదలతో శ్రీధర్‌రెడ్డి చరిత్ర సృష్టించారన్నారు. ఏడాదిలోపే రూరల్ నియోజకవర్గంలో 231.78 కోట్లతో 816 అభివృద్ధి పనులు చేపట్టడంలో శ్రీధర్‌రెడ్డి సోదరుల కృషిని అభినందించారు. కొండాయపాలెం, భక్తవత్సల నగర్ రైల్వే గేట్ల వద్ద అండర్ బ్రిడ్జిల ఏర్పాటుకు శ్రీధర్ రెడ్డి చేస్తున్న ప్రయత్నం కూడా త్వరలో ఫలిస్తుందన్నారు. గత ప్రభుత్వం పరిపాలన చేతకాక రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిందని మంత్రి నారాయణ మండిపడ్డారు. పరిశ్రమలు వెళ్లిపోవటంతో ఉపాధి అవకాశాలు తగ్గిపోయాయన్నారు. మూడువేల కోట్ల మున్సిపల్ శాఖ నిధులను కూడా దారి మళ్లించారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి ఆధ్వర్యంలో రాష్ట్రంలో దార్శనిక పాలన సాగుతోందని, అధోగతి పాలైన ఆర్థిక పరిస్థితిని గాడిలో పెట్టేందుకు సీఎం అవిశ్రాంత కృషిచేస్తున్నారన్నారు. 8500 కోట్లతో మున్సిపల్ శాఖలో అమృత్ స్కిమ్ కు కేబినెట్ ఆమోదం తెలిపిందని, ఈ పనులు మొదలుపెట్టి రాష్ట్రంలో ప్రతీ ఇంటికీ కొళాయి కనెక్షన్ ఇస్తామన్నారు. టీడీపీ హయాంలో నెల్లూరులో 5800 కోట్లతో అభివృద్ధి పనులు ప్రారంభించామన్నారు. ఏ మున్సిపాలిటీ నిధులు ఆ మున్సిపాలిటీ అభివృద్ధికే కేటాయించేందుకు సీఎం చంద్రబాబు ఆమోదం తెలిపారు. నెల్లూరులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కనెక్షన్ ఒక్క రూపాయకే కేటాయిస్తామన్నారు. నెల్లూరు రూరల్, సిటీ వేరుకాదని, నెల్లూరులోని 54 డివిజన్లలో సమగ్ర అభివృద్ధి చేస్తామమని మంత్రి నారాయణ అన్నారు. త్వరలోనే పొట్టేపాలెం బ్రిడ్జి మంజూరు అవుతుందని, నెల్లూరులో బీసీ భవన్ పనులు కూడా మొదలుపెట్టనున్నట్లు మంత్రి చెప్పారు.

## రూరల్ అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తా : ఎంపీ వేమిరెడ్డి

నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఒకేరోజు 339 పనులను ప్రారంభించడం ఒక ఘనతగా కొనియాడారు. ఇటీవలే ఆమంచర్ల వద్ద ఎంఎస్‌ఎంఈ పార్కును ప్రారంభించడం జరిగిందని, ఈ పార్కులో పరిశ్రమలు ఏర్పాటైతే యువతకు భారీగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెప్పారు. ఈ దిశగా కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి కృషిచేస్తారని చెప్పారు. రూరల్ నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వంలో 11నెలల్లోనే 231 కోట్ల అభివృద్ధి పనులు చేపట్టడం సామన్యమైన విషయం కాదని, ఇది ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డికే సాధ్యమైందని, గొప్ప పట్టుదల ఉన్న వ్యక్తి శ్రీధర్‌రెడ్డి అని కొనియాడారు. మంత్రి నారాయణ కూడా రాష్ట్రంలో రాజధాని అభివృద్ధి పనులు శరవేగంగా ముందుకు తీసుకెళ్తునారని, ప్రపంచస్థాయి అత్యుత్తమ నగరంగా అమరావతిని తీర్చిదిద్దేందుకు ఆయన చేస్తున్న కృషిని ఎంపీ ప్రత్యేకంగా ప్రస్తావించారు. రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా చంద్రబాబు లభించడం మన అదృష్టమని, రూరల్ ప్రజలకు ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి దొరకడం ఈ ప్రాంత ప్రజల అదృష్టంగా ఎంపీ వేమిరెడ్డి అన్నారు. 24 గంటలూ ప్రజలకు అందుబాటులో వుండే వ్యక్తి శ్రీధర్‌రెడ్డి అని, ఏద్కెనా అనుకుంటే కచ్చితంగా సాధించే వ్యక్తి శ్రీధర్‌రెడ్డి అని.. శ్రీధర్‌రెడ్డితోనే రూరల్ నియోజకవర్గం అభివృద్ధి సాధ్యమని ఎంపీ కొనియాడారు. రూరల్ అభివృద్ధికి తన సంపూర్ణ సహకారం ఎప్పుడూ వుంటుందని ఈ సందర్భంగా వేమిరెడ్డి స్పష్టం చేశారు.

## టార్గెట్ 2029 లక్ష్యంగా శ్రమిస్తున్న శ్రీధరెడ్డి : ఎమ్మెల్సీ బీద

ఎమ్మెల్సీ బీద రవిచంద్ర మాట్లాడుతూ.. రాష్ట్రంలో అభివృద్ధి పనులకు ప్రజాప్రతినిధులు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయడం సాధారణమని, అయితే అందుకు భిన్నంగా ఒకేరోజు ఆయా ప్రాంతాల నాయకులు, కార్యకర్తల చేత 339 అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయించడం సరికొత్త ఆనవాయితీ అని, ఇది ప్రజానాయకుడు శ్రీధర్‌రెడ్డికే సాధ్యమైందన్నారు. శ్రీధర్‌రెడ్డితో తనకు 36 సంవత్సరాల అనుబంధం వుందన్న బీద, తాను విద్యార్థిగా వున్నప్పుడు శ్రీధర్‌రెడ్డి విద్యార్థి సంఘ నాయకుడిగా ఉన్నారన్నారు. ఆనాటి నుంచి నేటి వరకు కూడా శ్రీధర్‌రెడ్డి అదే ఉత్సాహంతో ముందుకుసాగుతున్నారన్నారు. మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచినా కూడా టార్గెట్ 2029 లక్ష్యంతో ప్రజలకిచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నారని చెప్పారు. ప్రజల అవసరాలు తెలుసుకుని పనిచేయమని సీఎం చంద్రబాబు పదేపదే చెబుతుంటారని, శ్రీధర్‌రెడ్డి, రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడిని ఇందుకు ఆదర్శంగా తీసుకోవాలని సీఎం చెప్పడం శ్రీధర్‌రెడ్డి పనితీరుకు నిదర్శనంగా ఎమ్మెల్సీ బీద పేర్కొన్నారు.

శ్రీధరన్న ఎమ్మెల్యేగా వుండడం రూరల్ ప్రజల అదృష్టం : మేయర్ స్రవంతి నగర మేయర్ పొట్లూరి స్రవంతి మాట్లాడుతూ ఒక గొప్ప మహత్తరమైన కార్యక్రమానికి శ్రీధరన్న శ్రీకారం చుట్టడం నెల్లూరురూరల్ చరిత్రలో ఒక ప్రత్యేకమైన రోజుగా స్రవంతి అన్నారు. ఈ 339 అభివృద్ధి కార్యక్రమాల్లో తాము పాలుపంచుకోవడం చాలా సంతోషంగా వుందన్నారు. నెల్లూరు రూరల్ ప్రజలకు శ్రీధరన్న ఎమ్మెల్యేగా వుండడం అదృష్టంగా మేయర్ అన్నారు.

## 339 అభివృద్ధి పనులు భారత్ సింధూర్ యుద్ధవీరులకు అంకితం

నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, యువనేత నారా లోకేష్, మంత్రి నారాయణ, ఎంపీ వేమిరెడ్డితో సంపూర్ణ సహకారంతోనే ఈ అభివృద్ధి పనులు పూర్తయినట్లు చెప్పారు. 339 అభివృద్ధి పనులను భారత్ సింధూర్ యుద్ధవీరులకు అంకితం చేస్తున్నట్లు శ్రీధర్‌రెడ్డి ప్రకటించారు. త్వరలోనే మన రాష్ట్రానికి చెందిన వీరజవాన్ మురళీనాయక్ పేరుతో నెల్లూరు రూరల్‌లో ఒక డివిజన్‌లో రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నట్లు చెప్పారు. నెల్లూరురూరల్ ప్రజలకు సేవ చేసుకోవడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నట్లు శ్రీధర్‌రెడ్డి చెప్పారు. కొండాయపాలెం, బీవీ నగర్ అండర్‌బ్రిడ్జిలు, మెడికవర్ ఆసుపత్రి వద్ద ప్లై ఓవర్ నిర్మాణాలను సహకారం అందించాలని ఎంపీ వేమిరెడ్డి, మంత్రి నారాయణ, ఎమ్మెల్సీ బీద రవిచంద్రను శ్రీధర్‌రెడ్డి కోరారు. నెల్లూరు రూరల్ పరిధిలోని 18 గ్రామాల్లో 3 ఫేజ్ కరెంటు పనుల కోసం 24 కోట్లు మంజూరయ్యాయని, త్వరలోనే పనులు మొదలవుతాయని చెప్పారు. ఈ అభివృద్ధి పనుల ప్రారంభోత్సం సందర్భంగా ముఖ్యమంత్రి స్వయంగా తనను అభినందిస్తూ సందేశం పంపడం చాలా సంతోషం కలిగించిందని, ఈ నాలుగేళ్లు మరింత ఉత్సాహంగా పనిచేయడానికి ఈ మెసెజ్ తనకు ఒక బూస్టప్‌గా పనిచేస్తుందని శ్రీధర్‌రెడ్డి అన్నారు. సీఎం స్ఫూర్తితో నెల్లూరు రూరల్ అభివృద్ధికి తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఈ సందర్భంగా శ్రీధర్‌రెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, స్థానిక కార్పొరేటర్ అరవ శాంతి, మాజీ మేయర్ భానుశ్రీ, అరవ శ్రీనివాసులు స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠ్యపుస్తకాల పంపిణీ కేంద్రం పరిశీలన



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి పాఠ్య పుస్తకాలను పాఠశాలలకు తరలించేందుకు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పంపిణీ కేంద్రాన్ని గురువారం ఎంఈఓ-2 తోట శ్రీనివాసులు పరిశీలించారు. సందర్భంగా ఆయన పంపిణీ కేంద్రానికి చేరిన పాఠ్యపుస్తకాలను తనిఖీ చేసి సిఆర్‌ఎంటి లకు తగు సూచనలు సలహాలు అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మండలానికి ఒకటి నుంచి 10వ తరగతి వరకు 14004 పుస్తకాలు మొదటి దశలో వచ్చాయన్నారు. ఈ పుస్తకాలను సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా మిత్ర పథకం ద్వారా అన్ని పుస్తకాలు వచ్చిన తర్వాత పంపిణీ చేస్తామన్నారు. ప్రభుత్వం అందించే పాఠ్యపుస్తకాలు ప్రభుత్వ పాఠశాలలో తప్ప ప్రైవేటు పాఠశాలలో విద్యార్థుల వద్దకు ఈ ఉచిత పాఠ్యపుస్తకాలు ఉండరాదు అన్నారు.

## నవాబుపేట సీఐని కలిసిన బీజేపీ నాయకులు



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** నవాబుపేట సీఐని మర్యాద పూర్వకంగా కలిసిన భారతీయ జనతా పార్టీ స్టోన్ హౌస్ పేట మండలం 6, 8వ డివిజన్‌ల నాయకులు నేరాల నియంత్రణకు తమ వంతు పూర్తి సహకారం అందిస్తామని గౌరవ నవాబుపేట పోలీస్ స్టేషన్ సీఐ వేణు గోపాల్‌రెడ్డికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు నరాల సుబ్బారెడ్డి, జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి పైడిమాని సుజన, మండల మాజీ అధ్యక్షులు పైడిమాని ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సైనికునికి వ్యవసాయ భూమిని కేటాయించండి



**జలదంకి, మేజర్‌న్యూస్ :** మాజీ సైనిక అధికారి ఓం ప్రకాష్‌కు ప్రభుత్వం అందజేసే ఐదు ఎకరాల వ్యవసాయ భూమిని, ఇంటి నివేసన స్థలాన్ని కేటాయించాలని జనసేన నాయకులు కొట్టే వెంకటేశ్వర్లు, నిమ్మలపల్లి రామచైతన్యలు గురువారం జలదంకి తహసిల్దార్ ప్రమీలకు విజ్ఞప్తి చేశారు. మాజీ సైనిక అధికారితో కలిసి తహసిల్దార్‌కి వినతి పత్రం అందజేశారు. త్వరితగతిన పరిష్కరిస్తామని తహసిల్దార్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల పార్టీ ఉపాధ్యక్షులు రఘు, టీడీపీ యువ నాయకులు వంశీ తదితరులు పాల్గొన్నారు.

### టీడీపీ కూటమి పాలనలో వ్యవసాయ శాఖకు ఊపిరి

# మళ్లీ యాంత్రీకరణ శకం : ఎమ్మెల్యే సోమిరెడ్డి



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యవసాయ శాఖకు తిరిగి ఉత్సాహం లభించింది. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో పూర్తిగా అలసిపోయిన వ్యవసాయ శాఖ మళ్లీ యాంత్రీకరణ దిశగా అడుగులు వేస్తోంది. రైతుల సంక్షేమం దృష్టిలో పెట్టుకుని వివిధ యాంత్రిక పరికరాలను ప్రభుత్వం సబ్సిడీపై అందజేస్తోంది. ఈ నేపథ్యంలో వెంకటాచలం మండలంలో జరిగిన కార్యక్రమంలో సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి 30మంది రైతులకు పవర్ స్ప్రేయర్లు, ఇద్దరికి బ్రష్ కట్టర్లు అందజేశారు. ఒక్కో పవర్ స్ప్రేయర్‌పై రూ.10వేలు సబ్సిడీ, బ్రష్ కట్టర్‌పై రూ.17,340 సబ్సిడీ అందించినట్టు తెలిపారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి మాట్లాడుతూ.. 'వైసీపీ పాలనలో వ్యవసాయ శాఖను మూతపెట్టినట్టే చేశారు. దేశవ్యాప్తంగా అమలవుతున్న అనేక పథకాలు ఆ కాలంలో ఏపీకి అందలేదన్నది దురదృష్టకరం. ఇప్పుడు మేము మళ్లీ యాంత్రీకరణను రైతుల వరకు తీసుకెళ్తున్నాం. రైతులు వీటిని సద్వినియోగం చేసుకుని మంచి దిగుబడులు సాధించాలని ఆకాంక్షిస్తున్నాను' అని తెలిపారు. రైతుల ప్రయోజనం కోసం టీడీపీ కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని, మరిన్ని పథకాలతో త్వరలోనే మరో దఫా పంపిణీ కార్యక్రమాలు చేపడతామని ఆయన పేర్కొన్నారు.

# జిల్లా కలెక్టర్ ఆదేశాలతో డీఐఓఎస్ సత్యనారాయణ విచారణ



**ఇందుకూరుపేట, మేజర్‌న్యూస్ :** ఇందుకురిపేట మండలం మైపాడు పంచాయతీ విలేజ్ సర్వేర్ అవినీతి అక్రమాలపై, మొత్తల గ్రామం కాలనీ వాసి సునీల్ బాబు ఫిర్యాదు మేరకు జిల్లా కలెక్టర్ స్పందించారు. కలెక్టర్ ఆదేశాలతో బుధవారం డిఐఓఎస్ సత్యనారాయణరెడ్డి, మండల సర్వేయర్ హరినాథ్‌తో కలసి మైపాడు గ్రామ సచివాలయం నందు విచారణ చేపట్టారు. మైపాడు విలేజ్ సర్వేయర్ తుమ్మల విజయ్ కుమార్ పై స్థానికంగా అనేక అవినీతి ఆరోపణలు ఉన్నట్లు సునీల్ బాబు పూర్తి ఆధారాలతో జిల్లా కలెక్టర్ కు దాఖలు చేసిన అర్జీలో పేర్కొన్నారు. విలేజ్ సర్వేర్ తుమ్మల విజయ్ కుమార్ సొంత గ్రామమైన మైపాడు పంచాయతీలో విధులు నిర్వహిస్తూ అక్కడ అనేక సెటిల్మెంట్లు చేసి, లక్షలు గణించినట్లు సదరు బాధితుడు సునీల్ బాబు పేర్కొన్నారు. ముడుపులిస్తే చాలు నిబంధనలకు విరుద్ధంగా, ప్రభుత్వానికి చలానాలు కూడా చెల్లించకుండా సర్వే నిర్వహిస్తూ, ఒక సర్వే నెంబర్‌కు ఇవ్వవలసిన స్కెచ్, మరొక సర్వేనెంబర్ కు ఇచ్చి అక్రమ రిజిస్ట్రేషన్లు కూడా సదరు రిజిస్టర్ ఆఫీసుల్లో తానే దగ్గరుండి మరీ రిజిస్ట్రేషన్లు చేయిస్తున్నారు. విలేజి సర్వేయర్ పై విచారణ చేపట్టిన డిఐఓఎస్ సత్యనారాయణరెడ్డి మొత్తం రికార్డు చేశారు. ఈ విషయంపై సమగ్ర విచారణ జరిపి పది రోజులలో తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మొత్తం మీద మైపాడు విలేజ్ సర్వేయర్ తుమ్మల విజయ్ కుమార్‌పై అవినీతి విమర్శలు వెల్లు వెత్తుతున్నాయి. కాబట్టి జిల్లా సర్వేర్, కలెక్టర్ సంబంధిత ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపి సదరు విలేజి సర్వేయర్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు.

# అభ్యంతరం లేని ఆక్రమణ స్థలాల క్రమబద్ధీకరణకు చర్యలు



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం జీవో ఎంఎస్ 296 రెవెన్యూ ల్యాండ్స్ యాక్ట్ ప్రకారంగా బుచ్చిరెడ్డిపాలెం నగరపంచాయతీ పరిధిలోని ప్రభుత్వ భూములలో అభ్యంతరం లేని ఆక్రమణలను క్రమ బద్ధీకరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు కమిషనర్ డి.బాలకృష్ణ గురువారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ప్రభుత్వ భూములలో ఆక్రమణలు జరిపి గృహ నివాసాలు ఏర్పాటు చేసుకొని జీవనం సాగిస్తున్న వారు, ఎలాంటి ఆధీకృత ధృవీకరణ పత్రాలు లేనందున తొలగింపు బెదిరింపులకు ఎప్పటికప్పుడు గురవుతున్నారని తెలిపారు. స్థానిక ప్రజలు, ప్రజా ప్రతినిధుల అభ్యర్థుల మేరకు అభ్యంతరాలు లేని అలాంటి నివాసాలను క్రమబద్ధీకరణ చేసుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించిందని తెలియజేశారు. క్రమబద్ధీకరణ పథకం ద్వారా అభ్యంతరం లేని నివాసాల క్రమబద్ధీకరణ దరఖాస్తులు చేసుకోవడం, సంబంధించిన చలానాలుచెల్లించడం, ఆధీకృతంగా హక్కులను పొందడం వంటి చర్యలను ప్రభుత్వం కల్పిస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అందించిన గ్రామ వర్గీకరణ పథకాన్ని సద్వినియోగం చేసుకొని ప్రజలంతా అన్యాక్రాంతమైన నివాస హక్కులను పొందాలని కమిషనర్ సూచించారు. ఈ మేరకు నగరపంచాయతీ పరిధిలోని అన్ని వార్డ్ లలో నిర్వహిస్తున్న సర్వేకు ప్రజలంతా స్వచ్ఛందంగా సహకరించి పథకం అమలుకు తోడ్పడాలని కమిషనర్ సూచించారు.

## పొగాకు పంటకు గిట్టుబాటు ధర కల్పించాలి : రైతు నేత మాలకొండ రెడ్డి



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** ప్రాంతాల్లో పండిస్తున్న పొగాకు పంటకు గిట్టుబాటు ధర కల్పించి రైతులను ఆదుకోవాలని కావలి రైతు సంఘాల సమైక్య కావలి డివిజన్ కన్వీనర్ మాలకొండ రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ ఏడాది 140 మిలియన్ల కిలోల పొగాకు పంట సాగుకు పొగాకు బోర్డు అనుమతి ఇచ్చిందని తెలిపారు. కానీ ఆరుగాలం కష్టపడి ఖర్చులు పెరిగి సాగుచేసిన పొగాకు పంటలు గిట్టుబాటు ధర రావడంలేదని ఆవేదన చెందారు. కిలోకు 300 రూపాయలు ఇచ్చే విధంగా కేంద్ర ప్రభుత్వం, కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ కృషి చేయాలని కోరుతున్నాం పొగాకు బోర్డు ప్రేక్షక పాత్ర వహించకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఆరుగాలం కష్టపడి మెట్ట పొలాల్లో పొగాకు పంటను పండించిన రైతులకు ఖర్చులు రాక ఇబ్బంది పడుతున్న పొగాకు రైతులను ఆదుకోవాలని కోరారు. ముఖ్యంగా విదేశీ మారక ద్రవ్యాన్ని సంపాదించి పెడుతున్న పొగాకు రైతులపై ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని పొగాకు రైతులను ఆదుకునే విధంగా పొగాకు బోర్డు ఆయా ప్రైవేటు కంపెనీల వాళ్ళతో చర్చించి కిలో 300 రూపాయలు గిట్టుబాటు ధర వచ్చే విధంగా కృషిచేసి పొగాకు రైతన్నని ఆదుకోవాలని పార్లమెంట్ సభ్యులు ప్రత్యేకంగా కేంద్ర వాణిజ్య మంత్రులతో శాఖతో చర్చించి పొగాకు రైతులు ఆదుకోవాలని కోరారు.

## పంట పొలాల్లో వ్యక్తి దారుణ హత్య



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** బుచ్చిరెడ్డిపాలెం మండలం గోపాలపురం గ్రామంలో సోము. మల్లికార్జున రెడ్డిని గుర్తుతెలియని వ్యక్తులు రాయితో మోదీ హతమార్చారు. అది గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని హత్యకు గల కారణాలను సేకరిస్తున్నారు. సంఘటనా స్థలానికి క్లూస్ టీంతో పాటు డాగ్ స్క్వాడ్ చేరుకొని నిందితుల సేకరణలోపడ్డాయి. కోవూరు సిఐ, బుచ్చి ఇన్‌చార్జ్ సీఐ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ.. అన్నదమ్ముల మధ్య ఆస్తి వివాదాలే హత్యకు కారణంగా తెలుస్తున్నాయని విచారణ పూర్తయిన వెంటనే మీడియాకు సమాచారం ఇస్తామని అన్నారు.

## టీడీపీ మండల అధ్యక్షుడిగా పవన్ రెడ్డి



**ఇందుకూరుపేట, మేజర్‌న్యూస్ :** ఇందుకూరుపేట మండలం టీడీపీ అధ్యక్షుడిగా ఏకోలు పవన్ రెడ్డి నియామకం అయ్యారు. కొత్తూరు గ్రామానికి చెందిన పవన్ రెడ్డి టీడీపీ పార్టీకి చేసిన సేవలను గుర్తించి టీడీపీ మండల అధ్యక్షుడిగా అధిష్టానం నియామకం చేసింది. ఈ సందర్భంగా పవన్ రెడ్డి మాట్లాడుతూ.. కార్యకర్తలకు అందుబాటులో ఉండి, వారి సమస్యల పరిష్కారానికి, పార్టీ పటిష్టతకు కృషి చేస్తానని తెలిపారు. పవన్ రెడ్డి నియామకం అయిన సందర్భంగా టీడీపీ నాయకులు ఆయనను కలిసి అభినందనలు తెలియజేశారు.

## ఎస్సీ కార్పొరేషన్ సబ్సిడీ ఋణాల దరఖాస్తులు పరిశీలన



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** అనుముసముద్రంపేట ఎంపీడీవో కార్యాలయం నందు గురువారం ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మంజూరు కాబడిన సబ్సిడీ ఋణాలకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల దరఖాస్తులు బ్యాంకు మేనేజర్ల సమక్షంలో పరిశీలించడం జరిగిందని ఎంపీడీవో ప్రసాద్ తెలిపారుఎస్సీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీతో కూడిన బ్యాంకు ఋణాలు పొందుటకు మండలానికి 11మంది టార్గెట్ నిర్ణయించగా 62 మంది దరఖాస్తు చేసుకున్నారని వారిలో 48 మంది గురువారం జరిగిన దరఖాస్తులు పరిశీలన కార్యక్రమానికి హాజరయ్యారని ఎంపీడీవో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కెనరా బ్యాంక్ మేనేజర్లు వెంకటేశ్వర రావు, తిలక్, యూనియన్ బ్యాంక్ మేనేజర్ కృష్ణమని ఎంపీడీవో ప్రసాద్, పంచాయతీ కార్యదర్శులు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అభివృద్ధిలో ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డికి సాటిలేరు



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** నిరంతరం ప్రజల్లో ఉండే నాయకుడని అందుకే ఆయన మూడుసార్లు రూరల్ ప్రజలు గెలిపించారన్నారు. 339 పనులు ఒకేసారి చేయడం అంటే నా భూతో నా భవిష్యత్తులో శ్రీధర్‌రెడ్డి మంత్రి కావాలని కోరుకుంటున్నామన్నారు. ఆయనకు ఆ సత్తా ఉందని కోటంరెడ్డికి ఎల్లవేళలా జనసేన పార్టీ సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు.

### మోడీ, ట్రంప్‌కు మోకరిల్లాడని దేశ ప్రతిష్ట దిగదార్చడంటు

# కాంగ్రెడ్లు చేస్తున్న ప్రచారాన్ని ఖండిస్తున్నాం

**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** పార్టీ కార్యాలయంలో రమేష్ మాట్లాడుతూ... దేశం క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న సమయంలో మోడీ సర్కార్ పై కాంగ్రెడ్స్ చేస్తున్న దుష్ప్రచారాన్ని బిజెపి నేత మిడతల రమేష్ ఖండించారు. భారతదేశ సైనికశక్తి ప్రపంచానికి అర్థమైందని అంతర్జాతీయ వార్తా సంస్థలలో ప్రచారం జరుగుతుంది. కానీ ఇక్కడ మాత్రం దేశ ప్రతిష్ట దిగజారిందని కాంగ్రెడ్లు ప్రచారం చేస్తున్నారు. నిలబడి ఉన్న ట్రంప్‌కు మోకాల మీద కూర్చున్న మోడీ చిత్రాలను సామాజిక ప్రచారం చేస్తున్నారు. రాష్ట్రంలో కాంగ్రెడ్ల విలేకరుల సమావేశాలలో కేంద్ర ప్రభుత్వాన్ని మోడీని దునియాడుతున్నారు. మోడీ మోకరిల్లితే భారత సైనికులు ఉగ్రవాదులను హతమార్చడం ఆపివేసేవారు. ఈరోజు కూడా ఉగ్రవాదులను మన సైనికులు కాల్చి చంపిన విషయాన్ని గుర్తించాలి. పాక్ ఉగ్రవాదులు టూరిస్టులను మతం పేరుతో చేసిన మారణ హెూమానికి ప్రతీకారం తీర్చుకుంటామని మోడీ చెప్పారు. ఆ లక్ష్యంగానే సామాన్య పౌరులను చంపకుండా ఉగ్ర వాదులను అంతమొందిస్తున్నారు. ఆపరేషన్ సింధూర్ జరుగుతున్న సమయంలో పాక్ కిరాన్హిల్స్ న్యూక్లియర్ కేంద్రంలో రసాయనాలు లీకేజ్ కావడం జరిగిందనీ అంతర్జాతీయ పత్రికలలో వార్త కథనాలు వచ్చాయి. పదవ తేదీ అమెరికా వైట్ హౌస్‌కు పాకిస్తాన్ ఈ సమాచారం తెలిపింది. యుద్ధ నివారణ కోసం ట్రంప్ భారత ప్రధానితో మాట్లాడారు.

**అమెరికా న్యూక్లియర్ విమానం :** ఈజిప్ట్ న్యూక్లియర్ విమానం పాకిస్థాన్‌లో ల్యాండ్ అయినట్లు అంతర్జాతీయ ఎయిర్ ట్రాకింగ్ సిస్టంలో నమోదయింది. పాక్ కిరాణాహిల్ న్యూక్లియర్ కేంద్రంలో లీకేజ్ అవుతున్న రేడియేషన్ తగ్గించే పనులు ఇప్పటికీ జరుగుతున్నాయనీ అంతర్జాతీయ సంస్థలు ప్రచురిస్తున్నాయి. ఈ విషయాన్ని భారత పత్రికలు ఈరోజు ధ్రువీకరించాయి. పాక్ ఉపయోగించిన ఆయుధాలు అన్ని నిర్వీరమై



పోతుండటంతో పాక్ న్యూక్లియర్ బాంబులు ప్రయోగించడం తప్ప మరో మార్గం లేదు. పాక్ సైనికులతో కలిసి టర్కీ సైన్యం యుద్ధంలో పాల్గొంటుంది. పాకు చెడ్డ దేశమైనా సరే మా మద్దతు ఉంటుందని చైనా యుద్ధాన్ని ప్రేరేపిస్తూ ఉంది. చైనా సహకారంతో న్యూక్లియర్ యుద్ధం జరిగితే భారత్లో లక్షలాది సాధారణ పౌరులు మరణిస్తారు. ఆ విషయాన్ని కాంగ్రెడ్లు గుర్తించడం లేదు. భారత పౌరులను కాపాడుకుంటూ ఉగ్రముఖలను అంతం చేయడం లక్ష్యంగా మోడీ సర్కార్ నిర్ణయాలు కొనసాగుతున్నాయి. ఇంతలోనే కాంగ్రెడ్లు భారత్ ప్రతిష్ట దిగజారిపోయిందని ప్రచారం మొదలుపెట్టారు. ఒక్కసారి ప్రపంచ దేశాల పత్రికలు భారత్‌ను ఏ విధంగా ప్రశ్నిస్తున్నాయో కాంగ్రెడ్లు గమనించవలసిందిగా మనవి. దేశ ప్రతిష్ట పెరిగిందని ప్రపంచం చెబుతుంటే. భారత ప్రతిష్ట దిగజారిందని కాంగ్రెడ్లు చెప్పడం విడ్డూరంగా ఉందని రమేష్ అన్నారు. ఈ సమావేశంలో మింగా కిరణ్ కుమార్ చింత గింజల సుబ్రమణ్యంలు పాల్గొన్నారు.

# వైభవంగా అలకల తోపు చోరసంవాదం లక్ష్మీ సంవాదం



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు మండలం నల్లగొండ్ల గ్రామంలో నీలగిరి పర్వతంపై వెలసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాలు ఈనెల 9వ తేదీ నుండి 17వ తేదీ వరకు జరుగునున్నాయి. అందులో భాగంగా గురువారం అలకల తోపు చోర సంవాదం లక్ష్మీ సంవాద కార్యక్రమాలు నిర్వహించారు. తిరుమల వేద పండితులు తనూజ్ విష్ణువర్ధనాచార్యులు ఆలయ ప్రధాన అర్చకులు పరాంకుశం సత్యనారాయణ చార్యులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. శ్రీ మారుతి అన్నదాన సమాజం తూర్పు వీధి వారు ఉభయకర్తలుగా కార్యక్రమాలను జరిపించారు. ఉదయాన్నే స్వామివారికి అమ్మవార్లకు ప్రత్యేక అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. వేద పారాయణం నిత్య హెూమాలు జరిపించి స్వామివారిని అమ్మవార్లను వేరువేరుగా సర్వాంగ సుందరంగా స్వామివారి సర్వభూషణాలతో అమ్మవార్లను అలంకరించి పరుగు పందానికి సిద్ధం చేశారు అమ్మవారు ఒకవైపు గుండా స్వామివారు మరోవైపు గుండా కొండపైకి చేరుకునే పరుగు పందాన్ని చూడ చూడవలసినదే కానీ చెప్పనలివి కాదు దక్షిణ భారతదేశంలో ఏ పుణ్యక్షేత్రంలో కూడా లేనటువంటి అతి భక్తి పరవశమైన మధురమైన ఈ అలకల తోపు కార్యక్రమం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలోనే జరుగుతుంది. ముందుగా అమ్మవారి చేరినట్లయితే సర్వ సంపదలు సమకూర్తాయని స్వామి వారు ముందుగా చేరితే పాడిపంటలు సమృద్ధిగా అభివృద్ధి చెందుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసము అదేవిధంగా చోర సంవాదం లక్ష్మీ సంవాద కార్యక్రమాలు కూడా విని భక్తులు తరించే సంఘటనలు ఉన్నాయి. ఈ కార్యక్రమాలను ఆలయ పాలకమండలి చైర్మన్ లెక్కల చిన్న కొండారెడ్డి కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

# ప్రజలతో భాగస్వామ్యం కావాలి

### నేర నియంత్రణపై ప్రజలకు అవగాహన

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** జిల్లా వ్యాప్తంగా నేర నియంత్రణపై పోలీసులు ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) సూచనలతో, జిల్లా పోలీస్ యంత్రాంగం ప్రజలతో భాగస్వాములయ్యేలా కార్యాచరణ రూపకల్పన చేసినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా నేర నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణ, అసాంఘిక శక్తుల ఆట కట్టించుటకు ఆయా గ్రామాలలోని గ్రామస్తులు, గ్రామ పెద్దలతో యువతతో సమావేశం నిర్వహిస్తున్న నెల్లూరు పోలీసులు పేర్కొన్నారు. అందులో భాగంగా ఆయా పరిధిలోని గ్రామస్తులతో సమావేశం నిర్వహించి గ్రామంలోని సమస్యలు, ఆస్థి నేరాలు, నివారణ చర్యలు, సైబర్ మోసాల గురించి, గాంజా, ఇసుక అక్రమ రవాణా, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి, మహిళలు బాలబాలికలపై జరిగే నేరాలు, ఇతర చట్టాలు, శిక్షలు గురించి ప్రజలకు అవగాహన కలిగిస్తున్నట్లు చెప్పారు. గ్రామాల్లో తగాదాలు, గొడవలు పడరాదని, అందరూ కలిసిమెలిసి సామరస్యంగా జీవించాలని వారికి తెలియజేయడం జరిగింది. ఇసుక,



మద్యం, గంజాయి ఇతర నిషేధిత వస్తువుల అక్రమ రవాణా అడ్డుకట్ట వేయడానికి గ్రామస్థులు సహకారం అందించాలని సూచించారు. ఆయా పరిధిలోని సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక నిఘా, చెడునడత, సమస్యలు సృష్టించే అవకాశం ఉన్నవారికి పోలీస్ అధికారుల కౌన్సిలింగ్ నిర్వహణ జరుగుతుందన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసు అధికారుల హెచ్చరికలు జరిచేశారు.

### పరపతి సంఘాలలో కంప్యూటీకరణ వేగవంతం చేయాలి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** వ్యవసాయ పరపతి సంఘాల కంప్యూటరీకరణను సొసైటీ సిబ్బంది వేగవంతం చేయాలని జిల్లా కో-ఆపరేటివ్ అధికారి బి.గుర్రప్ప పేర్కొన్నారు. ఆయన గురువారం కొటాలపల్లి సొసైటీ కార్యాలయంలో సబ్ డివిజన్ పరిధిలోని సహకార సంఘాల సీఈఓ లు సిబ్బందితో సమీక్షించారు. స్వయంగా ఒక్కొక్క సంఘం పనితీరును అడిగి తెలుసుకుని పలు సూచనలు సలహాలు అందించారు సంఘాలు లాభాల బాటలో పయనించాలన్నారు. కంప్యూటర్ చేసి ఖాతాదారులకు కంప్యూటర్ సేవలు అందించాలన్నారు. సంఘాల్లోని రైతులందరికీ విరివిగా రుణాలు ఇవ్వాలన్నారు. సొసైటీల పరిధిలోని రైతులు తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించాలన్నారు. సీఈఓ లు రుణాల రికవరీ పై ప్రత్యేక దృష్టి సారించి నూరు శాతం రుణాలు నగదును వసూలు చేయాలన్నారు. అనంతరం కార్యాలయావరణంలో మొక్కలు నాటారు. ఈ సమావేశంలో కావలి డివిజన్ సహకార అధికారి కే.తిరుపాల్‌రెడ్డి ఉదయగిరి సబ్ డివిజన్ సహాయాధికారి పి.శ్రీనివాసరెడ్డి, స్థానిక ఎన్‌డి సిసిబి మేనేజర్ పి.రాజశేఖర్ సూపర్వైజర్ మదీహ తదితరులు పాల్గొన్నారు.

### శ్రీశైలంకు నూతన బస్‌సర్వీస్ : డీఎం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు నుండి కర్నూలు జిల్లా శ్రీశైలంకు నూతనంగా బస్‌సర్వీసును ఈనెల17వ తేదీన ప్రారంభిస్తామని స్థానిక ఆర్టీసీ డిపో మేనేజర్ కరిమున్నీసా బేగమ్ పేర్కొన్నారు. ప్రయాణీకుల సౌకర్యార్థం ఈ బస్‌సౌకర్యం కల్పిస్తున్నమని ఆమె తెలిపారు. ఆత్మకూరులో ఉదయం 7గంటలకు ఈ బస్సు బయలుదేరి వింజమూరు, పామూరు, కనిగిరి, పొదిలి, మార్కాపురం, దోర్నాలమీదుగా సాయంత్రం 4గంటలకు శ్రీశైలంకు చేరుతుందని, శ్రీశైలంలో ఉదయం 8గంటలకు బయలుదేరి ఆత్మకూరుకు సాయంత్రం 6.45కు చేరుతుందని ఆమె వివరించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కరిమున్నీసా బేగమ్ కోరారు.

### లక్ష్మీ నరసింహ సన్నిధిలో ఎమ్మెల్యే కాకర్ల

**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు మండలం నల్లగొండ గ్రామంలోని నీలగిరి పర్వతం పైవలసి ఉన్న శ్రీ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయి. అందులో భాగంగా కళ్యాణోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ నల్లగొండ గ్రామానికి చేరుకున్నారు. గ్రామ తెలుగుదేశం నాయకులు ఆలయ పాలకమండలి చైర్మన్ ఎల్‌సి కొండారెడ్డి ఎదురేగి అపూర్వ స్వాగతం పలికారు. ఆయన స్వగృహంలో స్థానిక దేశం కార్యకర్తలతో పరిచయ కార్యక్రమం జరిపారు. అనంతరం ప్రత్యేకంగా సుగంధ పుష్ప పరిమళ మాలలతో అలంకరింపబడిన వాహనం పైనుండి ప్రజలకు అభివాదం చేశారు. ఆ విధంగా ఆలయ సన్నిధికి చేరుకున్నారు. ఆలయ స్వామివారి సన్నిధిలో ఆలయ ప్రధాన అర్చకులు పరాంకుశం సత్యనారాయణ చార్యులు పూర్ణకుంభంతో ఎదురేగి సాదర స్వాగతం పలికారు. ఆలయంలోని స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిపించారు ఎమ్మెల్యేకు శాలువ పూలమాలతో ఘనంగా సన్మానించారు. స్వామివారి ప్రసాదాన్ని అందజేసి స్వామివారి ఆశీస్సులు అందజేశారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ప్రదర్శిస్తున్న ఈవెంట్ దగ్గరకు వెళ్లి కళాకారులకు అభివాదం చేశారు. కార్యక్రమాలు ఎలాంటి లోపాలు లేకుండా సజావుగా నిర్వహిస్తున్న పాలక మండలి చైర్మన్ కమిటీ సభ్యులు నిర్వహణ కమిటీ సభ్యులకు ఆయన అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామరెడ్డి, మన్నేటి వెంకటరెడ్డి, అంకినపల్లి ఓబులరెడ్డి, చల్ల వెంకటేశ్వర్లు యాదవ్, గూడా నర్సారెడ్డి, అంకినపల్లె శివ శంకర్‌రెడ్డి, బి.నరసింహారెడ్డి, అన్నపురెడ్డి నారాయణరెడ్డి, అన్నపురెడ్డి మురళీధర్‌రెడ్డి, లెక్కల పెద మాలకొండారెడ్డి, రూపినేని వెంకటేశ్వర్లు నాయుడు, పులిచెర్ల వెంకట్ నారాయణరెడ్డి, దేగా మధు యాదవ్ అన్నపురెడ్డి, తిరుపాలరెడ్డి, పి.సుబ్రహ్మణ్యం, అంకినపల్లి పెంచల్ రెడ్డి, మీసాల రామయ్య, వీరంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, భూమిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, స్థానిక దేశం నాయకులు గ్రామ పెద్దలు భక్తాదులు తదితరులు ఉన్నారు.

# పది అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** జిల్లాలో ఈనెల 19 నుండి ప్రారంభమయ్యే పదోతరగతి అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఒ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో పదోతరగతి అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షల పై సంబంధిత అధికారులతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పరీక్షల నిర్వహణకు విధులు కేటాయించిన అధికారులందరూ ఎటువంటి లోటుపాట్లు లేకుండా పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించాలని సూచించారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో నిరంతర విద్యుత్ సరఫరా జరిగే విధంగా, అలాగే ప్రథమచికిత్స కేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఎండల తీవ్రత అధికంగా ఉన్న దృష్ట్యా ప్రతి పరీక్షా కేంద్రంలో తాగునీటి వసతి సౌకర్యం కల్పించాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద తగిన పోలీస్ బందోబస్తు 144 సెక్షన్ ఏర్పాటు చేయాలన్నారు. ఆర్టీసీ అధికారులు పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు సకాలంలో చేరుకునేలా బస్సులను నడపాలని సూచించారు. హాల్ టికెట్ చూపించిన విద్యార్థులకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. పోలీసు, రెవెన్యూ, మెడికల్, విద్యుత్ తదితర శాఖల అధికారులు విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలను నిర్వహించేందుకు సన్నద్ధం కావాలన్నారు. జిల్లా విద్యాశాఖాధికారి మాట్లాడుతూ.. జిల్లాలో ఈనెల 19 నుండి 28వ తేదీ వరకు ఉదయం 9.30 నుండి మధ్యాహ్నం 12.45వరకు పదోతరగతి అడ్వాన్స్డ్ పరీక్షలు నిర్వహించనున్నట్లు చెప్పారు. మొత్తం 38 సెంటర్లలో 5422మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు చెప్పారు. అలాగే ఈనెల 19 నుంచి 24వ తేదీ వరకు ఏపి ఓపెన్ స్కూల్ టెన్త్, ఇంటర్ పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఓపెన్‌స్కూల్ టెన్త్ పరీక్షలకు 745 మంది విద్యార్థులకు 12 సెంటర్లు, ఓపెన్‌స్కూల్ ఇంటర్



పరీక్షలకు గానూ 949 మంది విద్యార్థులకు 6 సెంటర్లు ఎంపిక చేసినట్లు చెప్పారు. పరీక్షల నిర్వహణకు చీఫ్ సూపరింటెండెంట్లు, ఇన్విజిలెటర్లు, పరీక్షల తనిఖీ బృందాలను నియమించినట్లు చెప్పారు. ఈ సమావేశంలో ఆర్ఐవో వరప్రసాద్ రావు, మున్సిపల్, విద్యుత్, మెడికల్ అండ్ హెల్త్, పోలీసు, ఆర్టిసి అధికారులు పాల్గొన్నారు.

# ఇంటి స్థలం కోసం దరఖాస్తు చేసుకోండి : జేసీ



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** అందరికీ ఇళ్ళ పథకంలో పేదలు ఇంటి స్థలం కోసం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్, నోడల్ అధికారి కొల్లాబతుల కార్తీక్ ఒక ప్రకటనలో కోరారు. రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ ప్రభుత్వం ఇళ్ల స్థలాలు ఇచ్చి, ఇల్లు నిర్మించాలని నిర్ణయం తీసుకుందన్నారు. ఈ పథకంలో గ్రామీణ ప్రాంతాల్లో 3సెంట్లు, నగర, పట్టణ ప్రాంతాల్లో 2సెంట్లు ఇవ్వాలని ప్రభుత్వం ఇప్పటికీ ఆదేశాలు జారీ చేసిందని ఆయన తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇళ్ల స్థలాలు పొందిన వారికి రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ, పట్టణ ప్రాంతాల్లో టిడ్కో లేదా యుఎల్‌బీ ఇల్లు మంజూరు చేస్తారన్నారు. గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో ప్రభుత్వ భూములు లేకపోతే ప్రభుత్వం భూములు సేకరించి పేదలకు ఇళ్ల స్థలాలుగా ఇవ్వడం జరుగుతుందన్నారు. జీవితకాలంలో ఒక కుటుంబానికి ఒకసారి మాత్రమే ఇంటి స్థలం ఇవ్వబడుతుందని, ఒకసారి స్తలం పొందినవారు మరలా పొందకుండా ఆధార్, రేషన్ కార్డు స్థలానికి లింక్ చేయ బడుతుందనీ అన్నారు. ఇల్లు మంజూరైన రెండు సంవత్సరాల్లో ఇంటిని నిర్మించుకోవలసి ఉంటుందన్నారు. ఇంటి స్థలం పొందాలంటే దారిద్ర్య రేఖకు దిగువన ఉండి తెల్ల రేషన్ కార్డు కలిగి ఉండాలని రాష్ట్రంలో ఎక్కడ ఇల్లు కానీ స్తలం కాని ఉండ కూడదనీ, గతంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి ఇల్లు పొంది ఉండకూడదన్నారు. మెట్ట భూమి ఐదు ఎకరాలు పైగా, మాగాణి 2.5 ఎకరాల పైగా ఉన్నవారు అర్హులు కారని తెలిపారు. లబ్ధిదారులు వార్డు సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలని, క్లెయిమ్స్ అండ్ అబ్జెక్షన్స్ కోసం అధికారులు జాబితా గ్రామ వార్డు సచివాలయాల్లో ప్రదర్శించడం జరుగుతుందన్నారు. గ్రామ/ వార్డు సభ లబ్ధిదారులను ఎంపిక చేస్తుందన్నారు. లబ్ధిదారుల జాబితా జిల్లా కలెక్టర్ ఆమోదం అనంతరం సంబంధిత తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లకు పంపబడతాయని తెలిపారు. రాష్ట్రస్థాయిలో జిల్లా స్థాయిలో వీటిని పరిశీలించడానికి కమిటీలు ఏర్పాటు చేసిందని తెలిపారు. ఈ పథకం కింద ఇప్పటి వరకు గ్రామీణ ప్రాంతాల్లో 1221 దరఖాస్తులు, పట్టణ ప్రాంతాల్లో 417 మంది దరఖాస్తు చేసుకున్నారని ఇంకా అర్హులైన పేదలు ఇళ్ల స్థలాల కోసం త్వరగా దరఖాస్తు చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ కార్తీక్ కోరారు.

# గ్రంధాలయ విజ్ఞానం పుస్తక ఆవిష్కరణ



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్ గ్రంధాలయ పునర్వికాస వేదిక, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా శాఖ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం నెల్లూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం సంయుక్త కలెక్టర్ ఛాంబర్‌లో గ్రంధాలయ విజ్ఞానం వ్యాస సంకలనం ఆవిష్కరణ నిర్వహించారు. జిల్లా సంయుక్త కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్ పుస్తకం ఆవిష్క రించి తొలిప్రతి కేంద్ర గ్రంధాలయం కార్యదర్శి కె.కుమారరాజకు అంద చేశారు. పుస్తకం గురించి వివరిస్తూ గ్రంధాలయ పునర్వికాస ఉద్యమ వేదిక నెల్లూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ టేకుమళ్ళ వెంకటప్పయ్య ఈ పుస్తకంలో గ్రంధాలయ చరిత్ర, అలనాటి గ్రంధాలయ ఉద్యమాలు, ఉద్యమాల్లో పాల్గొన్న ప్రముఖుల పరిచయాలు, గ్రంధాలయ చట్టం, ప్రజాగ్రంధాలయాల ఆవశ్యకత, పుస్తక పఠనం ప్రాధాన్యత తదితర అంశాలపై విలువైన వ్యాసాలు ఉన్నాయి అన్నారు. పునర్వికాస వేదిక గౌరవ సలహాదారు ప్రసిద్ధ అంతర్జాతీయ కవి డాక్టర్ పెరుగు రామకృష్ణ గ్రంధాలయాలు జ్ఞాన సౌధాలు, జాతి అభివృద్ధికి సోపానాలు, వాటిని పరిరక్షించు కోవలసిన భాధ్యత మన అందరిది అని తెలిపారు. అరసం నెల్లూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ గంగిశెట్టి శివకుమార్ మాట్లాడుతూ.. స్వాతంత్ర్య ఉద్యమకాలంలో గ్రంధాలయ ఉద్యమ పాత్ర చరిత్రాత్మకం అంటూ మరో వుద్యమం ఇప్పుడు కావాలని ఆశించారు. పునర్వికాస వేదిక జిల్లా సభ్యులు ఐనకోట రవికుమార్, యర్రబత్తిన మునీంద్ర పాల్గొన్నారు.

# నగరపాలక సంస్థ కమిషనర్ తీసుకున్న ఆదర్శమైన నిర్ణయం




**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** తీవ్రమైన వేసవి కాలపు నీటి ఎద్దడిని దృష్టిలో ఉంచుకొని నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని మూగజీవాలకు, పశు పక్షాదులకు తాగునీటిని అందించాలన్న ఉద్దేశంతో కమిషనర్ వైఓ నందన్ ఆదర్శమైన నిర్ణయం తీసుకున్నారు. నగరంలోని మహాత్మాగాంధీ నగర్, జీఎన్‌టీ రోడ్డు, జర్నలిస్టు కాలనీ తదితర ప్రాంతాలలో రోడ్ల పక్కన, డివైడర్లకు మధ్యన సిమెంటు తొట్లను ఏర్పాటు చేసి వీధి జంతువులు, పక్షులకు దాహార్తిని తీర్చేందుకు స్వచ్ఛమైన తాగునీటిని ఏర్పాటు చేశారు. క్రమం తప్పకుండా తాగునీటి తొట్టెలను శుభ్రం చేసి స్వచ్ఛమైన నీటిని ప్రతిరోజు అందించాలని సంబంధిత సిబ్బందికి కమిషనర్ ఆదేశించారు.

# శుద్ధి నీటి వినియోగానికి నూతన ప్రతిపాదనలు

▸ కమిషనర్ వైఓ నందన్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని అల్లీపురం, జనార్ధన్‌రెడ్డి కాలనీ మురుగునీటి శుద్ధి కేంద్రాల ద్వారా శుద్ధి చేయబడిన నీటి వినియోగానికి నూతన ప్రతిపాదనలను అందుకుంటున్నామని కమిషనర్ వైఓ నందన్ తెలియజేశారు. ఏపీ అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఆ సెట్ మేనేజ్మెంట్ ప్రతినిధులు కమిషనర్ను ఆయన చాంబర్లో గురువారం కలుసుకొని ప్రతిపాదనలపై చర్చించారు. కృష్ణపట్నం పోర్టు, జెన్కో విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలకు అవసరమైన నీటిని ట్రీట్మెంట్ ప్లాంట్‌ల నుంచి సరఫరా చేసేందుకు సంస్థ ప్రతినిధులు ప్రతిపాదించారని కమిషనర్ తెలిపారు. అదేవిధంగా నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని విద్యుత్ అవసరాలకు తగినట్లుగా సమీప గ్రామాల్లోని విశాలమైన మైదానాలలో పెద్ద సంఖ్యలో సోలార్ ప్యానల్ లను ఏర్పాటు చేసి నగరానికి విద్యుత్ సరఫరా చేసే ప్రతిపాదనలు కూడా సంస్థ నుంచి అందుకున్నామని కమిషనర్ తెలిపారు. అదేవిధంగా ప్రతిపాదనలను పూర్తి స్థాయిలో పరిశీలించి, సంబంధిత విభాగాల అధికారులతో చర్చించి త్వరలో నిర్ణయం తీసుకోనున్నామని కమిషనర్ తెలియజేశారు. ఈ సమావేశంలో నెల్లూరు నగరపాలక సంస్థ డిప్యూటీ డైరెక్టర్ మాధురి, సంస్థ డొమైన్ హెడ్స్ రాజేష్ బాబు, సుధీష్, మేనేజర్ కృష్ణ చైతన్య పాల్గొన్నారు.

## ‘స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర’ కార్యక్రమంలో

# మొక్కల పెంపకానికి ప్రాధాన్యం కల్పించండి




**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెల మూడో శనివారం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ‘స్వచ్చాంధ్ర స్వర్ణాంధ్ర’ కార్యక్రమంలో భాగంగా ‘బీట్ ది హీట్’ అంశంపై ఈనెల 17వ తేదీ శనివారం నాడు జరిగే కార్యక్రమాలలో మొక్కల పెంపకానికి అధిక ప్రాధాన్యం కల్పించాలని కమిషనర్ వై.ఓ నందన్ అధికారులను ఆదేశించారు.”స్వచ్చాంధ్ర స్వర్ణాంధ్ర” కార్యక్రమ నిర్వహణపై నెల్లూరు నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం, పట్టణ ప్రణాళిక విభాగం, ఉద్యాన శాఖ అధికారులతో సమీక్ష సమావేశాన్ని కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగరపాలక సంస్థ పరిధిలోని టిట్కో గృహ సముదాయాల ప్రాంగణాలు, మురుగునీటి శుద్ధి కేంద్రాల వద్ద మొక్కల పెంపకాన్ని చేపట్టి, సంరక్షించేందుకు అవసరమైన అన్ని చర్యలను తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్‌లు పాల్గొననున్నారని, అందుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఇంజనీరింగ్ విభాగం ఎస్ఈ రామ్ మోహన్ రావు, ఈఈలు శేషగిరి రావు, రహంతు జానీ, శ్రీనివాసులు, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చైతన్య, డిప్యూటీ డైరెక్టర్ మాధురి, డిఈలు, ఏఈలు, సిబ్బంది పాల్గొన్నారు.

# 22న హనుమాన్ జయంతి ఉత్సవాలు

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని గండిపాలెం జలాశ ఆవరణలో ఇటీవల నూతనంగా నిర్మించిన అభయాంజనేయ స్వామి ఆలయంలో ఈనెల 22న హనుమాన్ జయంతి సందర్భంగా హనుమాన్ జయంతి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్వామివారికి విషేస్ అభిషేకాలు పూజలు అలంకరణలు ఆపు సింధూర పూజలు జరుగుతాయన్నారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదాన కార్యక్రమం జరుగుతుందన్నారు. ఉత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు.